అక్రమ వలసదారులపై
**దాడులు**
అధికారుల చర్యతో అట్టుడికిన లాస్ ఏంజెలెస్
టియర్ గ్యాస్ ప్రయోగం, 44 మంది అరెస్ట్ › 7





మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline
NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 8.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+ 32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 15 ॥ సంచిక (Issue): 3 ॥ వెల (Price) రూ.8.00 | ద్వాదశి


ఆదివారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-49. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: ద్వాదశి ఉదయం 7-18 వరకు, తదుపరి త్రయోదశి. నక్షత్రం: స్వాతి పగలు 12-42 వరకు, తదుపరి విశాఖ. వర్జ్యం: సాయంత్రం 6-56 నుంచి రాత్రి 8-43 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-10 నుంచి సాయంత్రం 6-48 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-03 నుంచి సాయంత్రం 5-55 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-41 నుంచి మర్నాడు ఉదయం 7-28 వరకు. మృగశిర ఉదయం 7-17 గంటలకు.







## నేడు మాగంటికి కేసీఆర్ పరామర్శ

ఏఐజీకి వెళ్లనున్న బీఆర్ఎస్ అధినేత

అమెరికా టూర్‌ను కుదించుకొని వచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కేటీఆర్



హైదరాబాద్, జూన్ 7: గుండె సమస్యతో తీవ్ర అస్వస్థతకు గురై దవాఖానలో చేరిన బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరామర్శించనున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ఆదివారం హైదరాబాద్‌లోని ఏఐజీ దవాఖానకు వెళ్లనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. తీవ్రమైన ఛాతీనొప్పితో బాధపడిన గోపీనాథ్ గురువారం సాయంత్రం కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానకు తరలించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయనకు అక్కడ వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నది. మాగంటి ఆరోగ్యం విషమంగా ఉన్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆరోగ్య పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు కేసీఆర్ దవాఖానకు వెళ్లి పరామర్శించనున్నారు. మాగంటి దవాఖానలో చేరిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన అమెరికా పర్యటనను కుదించుకుని శనివారం హైదరాబాద్ చేరుకుని గోపీనాథ్‌ను పరామర్శించారు. ఆయన కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాగంటికి అందుతున్న చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఎమ్మెల్యే మాగంటి కోలుకోవాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్సీలు › 2వ పేజీలో

# కల్పతరువు కాళేశ్వరమే

బువ్వ పెట్టిన ప్రాజెక్టుపై కాంగ్రెస్ అసత్య ప్రచారం | మేడిగడ్డకు రిపేర్లు చేయొచ్చని ఎన్డీఎస్‌ఏనే చెప్పింది | మేడిగడ్డను ఎంపిక చేసింది కేంద్రానికి చెందిన వ్యాప్కోస్ | కాళేశ్వరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు | పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో మాజీమంత్రి హరీశ్‌రావు

- మేడిగడ్డ వద్ద నిర్మాణాన్ని రిటైర్డ్ ఇంజినీర్లూ స్వాగతించారు
- డీపీఆర్‌కు అయిన ఖర్చు 677 కోట్లు కాదు రూ.6.77 కోట్లే
- కాళేశ్వరంతో కొత్తగా 20,33,572 ఎకరాలు సస్యశ్యామలం
- ప్రాణాలకు తెగించి తెలంగాణ ఏర్పాటు కోసం కొట్లాడినం
- దేనికీ భయపడేది లేదు.. కమిషన్ విచారణకు బాజాప్తా వెళ్తాం
- కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణ గొంతు పిసుకుతున్నయ్
- సాగునీళ్లిచ్చి ప్రజల కన్నీళ్లు తుడిచిన కేసీఆర్‌పై అభాండాలు
- కాళేశ్వరం లేకుండానే ధాన్యం పండించినమంటున్నరు
- 2014కు ముందు నీళ్లెందుకియ్యలే? పంటలెందుకు పండలే?
- ఎన్డీయే జేబు సంస్థగా ఎన్డీఎస్‌ఏ: మాజీ మంత్రి హరీశ్‌రావు
- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులో కాంగ్రెస్ నిధులు మింగిందని ఫైర్



తెలంగాణ కల్పతరువు కాళేశ్వరం ప్రాజెక్టుపై కొంత కాలంగా కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బీఆర్ఎస్ తిప్పికొట్టింది. అబద్ధాలే ప్రాతిపదికగా కాంగ్రెస్ నేతలు పనిగట్టుకొని వ్యాప్తి చేస్తున్న అసత్యాలను, వేస్తున్న నిందలను బద్దలుకొట్టింది. తెలంగాణ జీవధార కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలను, కుతంత్రాలను సాగునీటి శాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు తుత్తునియలు చేశారు. శనివారం తెలంగాణభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీ సీనియర్ నేతలందరి ముందు హరీశ్‌రావు కాళేశ్వరంపై గంటన్నరపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ఇచ్చారు. కాళేశ్వరాన్ని కేసీఆర్ ఎందుకు కట్టారో, ఎందుకు రీడిజైన్ చేయాల్సి వచ్చిందో గణాంకాలు, లేఖలు, జీవోలు సాక్ష్యంగా ఆయన సోదాహరణంగా వివరించారు. కాళేశ్వరం కూలిందని, అదిక పనికిరాదని, అవినీతి జరిగిందని అధికార పార్టీ నాయకులు చేస్తున్న విషప్రచారాన్ని ఎండగట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, వాస్తవాలను తెలంగాణ ప్రజానీకం ముందుంచారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ స్వయంగా మేడిగడ్డను ఎంపిక చేసిన విషయాన్ని ఆధారాలతో సహా వివరించారు. › 5

> కొసమెరుపు: మహారాష్ట్ర అంగీకరించకపోవడం, నీటి లభ్యతలేదని సీడబ్ల్యూసీ తేల్చిచెప్పడం, వన్యప్రాణి సంరక్షణ సమస్యలు తలెత్తడం, రిజర్వాయర్ల సామర్థ్యం సరిపోదని తేలడం కారణాల దృష్ట్యా తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చాల్సివచ్చిందని హరీశ్ అరటిపండు ఒలిచినట్టు చెప్పిన విషయం యావత్ తెలంగాణ ప్రజానీకానికి అర్థమైంది. ఒక్క సాగునీటి మంత్రి ఉత్తమ్ కుమార్‌కు తప్ప! 'రామాయణం అంతా విని రాముడికి సీత ఏమైతది' అన్నట్టు కాళేశ్వరం కథంతా విని కూడా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తుమ్మిడిహెట్టి నుంచి ప్రాజెక్టు స్థలాన్ని ఎందుకు మార్చారంటూ పాతపాటే పాడటం వింత.. విడ్డూరం!



## మహిళా ఎస్సైపై చెయ్యేసి

ఛాతీపై నెడుతూ దుర్భాషలాడిన కాంగ్రెస్ నాయకులు

కల్లూరులోని చౌదరి హోటల్ వద్ద మద్యం మత్తులో బెదిరింపులు

10 మందిపై కేసు.. ఏడుగురి రిమాండ్: సీపీ సునీల్‌దత్ వెల్లడి

సత్తుపల్లి/పెనుబల్లి, జూన్ 7 : మద్యం మత్తులో ఓ హోటల్ వద్ద హంగామా సృష్టిస్తున్న ఓ కాంగ్రెస్ నాయకుడు, అతడి అనుచరులను అడ్డుకోబోయిన ఓ మహిళా ఎస్సై పట్ల దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలోని తిరువూరు క్రాస్ రోడ్డు వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకున్నది. ఖమ్మం సీపీ సునీల్‌దత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తల్లాడకు చెందిన రాయల రామారావు (రాము) తన అనుచరులతో కలిసి కల్లూరు పట్టణంలోని చౌదరి హోటల్‌కు వచ్చాడు. తనకు టిఫిన్ కావాలని హోటల్ యజమాని మాగంటి బోసుబాబును అడగ్గా.. లేదని చెప్పడంతో ఆగ్రహంతో రాము, అతడి › 2లో

# నేడే మంత్రివర్గ విస్తరణ!

## క్యాబినెట్‌లో మార్పులకు అధిష్ఠానం ఓకే.. ముగ్గురు, నలుగురికి చోటు

- ఓసీ, బీసీ, ఎస్సీ ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం
- సుదర్శన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి పేర్లు ఖరారు!
- తెరపైకి అనూహ్యంగా స్పీకర్ గడ్డం ప్రసాద్
- మంత్రి పదవి కోసం ఎమ్మెల్యే వివేక్ పట్టు
- ఇవ్వకుంటే ప్రత్యామ్నాయం తప్పదని హెచ్చరిక
- వివేక్ హెచ్చరికతో అటే మొగ్గిన అధిష్ఠానం
- బాలునాయక్‌కు డిప్యూటీ స్పీకర్ పదవి
- కొండా సురేఖ మంత్రి పదవి ఊస్ట్?
- రాజ్‌భవన్ వర్గాలకు సీఎం సమాచారం

హైదరాబాద్, జూన్ 7( నమస్తే తెలంగాణ): మంత్రివర్గ విస్తరణపై 17 నెలలుగా కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. దీంతో రేవంత్‌రెడ్డి ఆదివారం విస్తరణకు ముహూర్తం ఫిక్స్ చేశారని చెప్తున్నారు. మంత్రివర్గ విస్తరణ, ప్రమాణ స్వీరానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను కోరినట్టు సమాచారం. ప్రస్తుత మంత్రివర్గంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు 12 మంది మంత్రులుగా కొనసాగుతున్నారు. మరో ఆరు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇప్పుడు మూడునాలుగు బెర్తులు భర్తీ చేయబోతున్నట్టు తెలిసింది. ఈ మేరకు అధిష్ఠానం నుంచి సీల్డ్ కవర్ అందినట్టు సమాచారం. మార్పు చేర్పులతో ఐదు బెర్తులు పూరించాలని తొలుత భావించినా, సామాజిక వర్గ సమీకరణాల నేపథ్యంలో ఇప్పుడు ముగ్గురి పేర్లకు ఆమోదం లభించినట్టు తెలిసింది. నాలుగో వ్యక్తికి అవకాశం ఇస్తే, అది › 8వ పేజీలో

### ఇప్పటికి రాలిన మట్టిపూలు 505

అప్పుల బాధతో పొలం వద్ద చెట్టుకు

**ఉరేసుకుని రైతు మృతి**

కామారెడ్డి జిల్లా ఆర్గొండలో విషాదం › 11

### మేడిగడ్డ బరాజ్‌లో ఆరుగురు గల్లంతు

ఈతకు వెళ్లిన సమయంలో ఘటన

కొనసాగుతున్న గాలింపు చర్యలు

అంబట్‌పల్లి, కొర్లకుంటలో విషాదఛాయలు › 11

### రాజన్న గోశాలలో మరో రెండు కోడెలు మృతి

ఇప్పటి వరకు 33 కోడెలు మృతి › 8






# కొన్నది తక్కువ.. ప్రచారం ఎక్కువ!

- ధాన్యం కొనుగోళ్లపై రేవంత్‌రెడ్డి సర్కారు గొప్పలు
- బీఆర్ఎస్ హయాంలో కొన్నది 93 లక్షల టన్నులు
- కాంగ్రెస్ సర్కారు కొన్నది కేవలం 72 లక్షల టన్నులు
- రికార్డు స్థాయిలో ధాన్యం కొన్నామంటూ ప్రకటనలు

హైదరాబాద్, జూన్ 47(నమస్తే తెలంగాణ): కొన్నది తక్కువ... ప్రచారం ఎక్కువ.. ఇదీ యాసంగి ధాన్యం కొనుగోళ్లపై సర్కారు గొప్పలు. గతంలో ఎప్పుడూ లేని విధంగా తమ ప్రభుత్వం రైతుల నుంచి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిందంటూ ప్రభుత్వ పెద్దలు, మంత్రులు గొప్పలు చెప్తున్నారు. కానీ ధాన్యం కొనుగోళ్లపై వాస్తవ లెక్కలు మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. యాసంగి సీజన్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యధికంగా 92.39 లక్షల టన్నులు › 8 వ పేజీలో




ఈ చికెన్ ప్రొడక్ట్ లో యాడెడ్ మోనోసోడియం గ్లుటామేట్ చేర్చబడినందువల్ల 12 నెలలకు తక్కువ వయసులో పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు దీనిని తినరాదు.
ఇందులో రిఫైన్డ్ గోధుమ పిండి (మైదా) మరియు ప్రొప్రయిటరీ స్పైస్ బ్లెండ్స్ చేర్చబడ్డాయి. ప్రొడక్ట్ యొక్క చిత్రం కేవలం ఉదాహరణకై మాత్రమే. కొన్ని ఎంపిక చేసిన మార్కెట్/రెస్టారెంట్స్ లో ధరలు వేర్వేరుగా ఉంటాయి. ధరలో పన్నులు చేర్చబడలేదు.